ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -292 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం 6 ఫిబ్రవరి 2026



# దోషులను వదిలిపెట్టం

## సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు





- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**అమరావతి ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. మిగతా 2లో.

- భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి
- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం

# సీబీఐ వీలైనంత త్వరగా పూర్తిచేయాలి



- వివేకా హత్య కేసు దర్యాప్తు..
- నెల గడువుతో విచారణపై ప్రభావం
- సునీతారెడ్డి అభ్యర్థనలు స్వీకరించాలి: సుప్రీం
- ఎవరిని విచారించాలో సీబీఐకి పూర్తి స్వేచ్ఛ

న్యూఢిల్లీ,. **ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నెలరోజులంటూ గడువుపెడితే దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశముందని అభిప్రాయపడింది. అందుకే.. ట్రయల్ కోర్టు ఆదేశాల ప్రకారం నెల రోజుల్లో కాక.. వీలైనంత త్వరగా మిగతా 2లో.

# ప్రతి ఎకరాకు సాగునీరు

## సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు





- నీటి సంరక్షణ మన అందరి బాధ్యత
- సమర్థంగా నీటిని వినియోగిస్తే కరువు రాదు

అమరావత్తి, **ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

ప్రతి ఎకరాకు నీరిచ్చేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రత అందరికీ కావాలి.. కానీ, సంరక్షణను చాలా మంది పట్టించుకోవటం లేదన్నారు. రాష్ట్రంలోని 40 జీవనదుల నీటిని సమర్థంగా నియోగించుకుంటే కరవు అనేదే ఉండదని చెప్పారు. అమరావతిలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సీఎం మాట్లాడారు. పరుగెత్తే నీటిని నిలపండి, నడిచే నీటిని మిగతా 2లో.

# నేడు ఇబ్రహింపట్నంకు మాజీ సిఎం జగన్

- వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లాలని పోలీసుల సూచన
- విజయవాడ నగరం మీదుగా వెళ్లడం కుదరదని వెల్లడి
- జగన్‌కు నగర పోలీస్ కమిషనర్ నోటీసులు జారీ



విజయవాడ, **ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం పర్యటనపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఉదయం వేళలో.. విజయవాడ నగరంలో భారీ ట్రాఫిక్ ఉంటుంది. ఈ నేపథ్యంలో దుర్గమ్మ వారిధి మీద నుంచి కాకుండా. మిగతా 2లో.

# 12 ఏండ్ల కిందట మోడీ హామీ ఏమైంది..?

- బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం
- రాష్ట్రాన్ని దోచుకోవడంలో రెండూ ఒక్కటే..బీజేపీని ఒక్క సీటూ గెలవనీయం
- జంట నగరాలుగా వరంగల్-కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తాం : చొప్పదండి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



కరీంనగర్. **ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

"మున్సిపల్ ఎన్నికల్లో మా పార్టీ కార్యకర్తలు బీజేపీని ఒక్క సీటు కూడా గెలవనీయరు. 12 ఏండ్ల కిందట మోడీ మహబూబ్‌నగర్ వచ్చినప్పుడు పాలమూరు కు జాతీయ హొదా కల్పిస్తానని చెప్పారు.. ఇప్పుడు బీజేపీ నూతన అధ్యక్షులు, మిగతా 2లో.

# దేశ ప్రగతి సాధనలో వెనకడుగు లేదు

## రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ

- వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు
- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- విపక్షాల నిరసనుల...నినాదాలు..చివరకు వాకౌట్

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**

వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. మిగతా 2లో.



# దోషులను వదిలిపెట్టం



(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు. మీరు చేసిన పని దుర్మార్గమైన అపచారం అని చంద్రబాబు అన్నారు.

### సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

జలాశయంగా మార్చండి.. భూగర్భ జలాశయంలో నీటి నిల్వ పెరిగేలా చూడాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను రైతు సానుకూలప్రదేశ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. సాగునీటి సంఘాలకే నామినేషన్ కింద పనులు ఇస్తున్నందున.. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా పనిచేయాలని సూచించారు. నీటి సంఘాల పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో చేసిన పనులకు కూడా చెల్లింపులు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. నీటి పన్నులు కూడా వసూలు చేసుకుని సమర్థంగా కాలువల నిర్వహణ చేసుకోవచ్చని వెల్లడించారు.

6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించామని గుర్తు చేశారు. సరైన సమయానికే రబీ, ఖరీఫ్ సాగు కోసం నీరు ఇచ్చేలా ప్రణాళిక చేద్దామని పిలుపునిచ్చారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. తద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. రైతులు ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నీటి వినియోగదారుల సంఘాలు కూడా వివిధ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచే బాధ్యతతో పాటు కాలువలు, ప్రాజెక్టుల ద్వారా నీటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు ఇబ్రహింపట్నంకు మాజీ సిఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

వెస్ట్ బైపాస్ మీదగా ఇబ్రహీంపట్నం వెళ్లాలని వైఎస్ జగన్‌కు ఆ కమిషనర్ కార్యాలయం ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పార్టీ శ్రేణులు ఇబ్రహీంపట్నం చేరుకుని.. ఆందోళనకు దిగాయి. అనంతరం ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంపై దాడికి యత్నించాయి. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర పదజాలంతో దూషించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అంబటి రాంబాబుపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో బుధవారం గుంటూరులోని అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్‌తో వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి అంబటి రాంబాబు నివాసానికి చేరుకున్నారు. దాంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం వెళ్లే క్రమంలో వైఎస్ జగన్ భారీ కాన్వాయ్‌తో వెళ్లితే.. విజయవాడ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని నగర పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా వైఎస్ జగన్‌కు కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి వైఎస్ జగన్ ఇబ్రహీంపట్నం బయలుదేరతారు. కనకదుర్గమ్మ వారధి, ఆర్టీసీ బస్టాండ్, భవానీపురం, గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం మీదుగా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసానికి చేరుకుని.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం వైఎస్ జగన్ మధ్యాహ్నం తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఈ మేరకు వైసీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## సీబీఐ వీలైనంత త్వరగా పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దర్యాప్తు పూర్తిచేయాలని సీబీఐని ఆదేశించింది. నిందితులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ అవినాశ్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, గజ్జల ఉదయ్‌కుమార్ రెడ్డి, యాదాటి సునీల్ యాదవ్, టి.గంగిరెడ్డిలకు కింది కోర్టులు ఇచ్చిన బెయిళ్లను రద్దు చేయాలని వివేకా కుమార్తె సునీతారెడ్డి, సీబీఐ దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లు గురువారం న్యాయస్థానం ముందుకొచ్చాయి. కేసులో అన్ని కుట్రకోణాలను వెలికితీసేంత వరకూ సీబీఐ దర్యాప్తు జరిపేలా ఆదేశించాలని సునీత కోరగా.. హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు నిరాకరించింది. కేవలం ఇద్దరి పాత్రను వెలికితీసేంత వరకే దర్యాప్తు జరపాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సునీత దాఖలు చేసిన పిటిషన్ సైతం విచారణకు వచ్చింది. అన్ని పిటిషన్లను కలిపి జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. సునీత తరఫు సీనియర్‌న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. సీబీఐ దర్యాప్తు పరిధిని ప్రత్యేక కోర్టు కుదించడం సరికాదన్నారు. కేవలం నిర్దిష్ట అంశంపైనే దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించడం వల్ల వాస్తవాలు వెలుగులోకి రాకుండా దర్యాప్తు ముగిసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఐ కోర్టు ఆదేశాలతో కేసులోని ఇతర కుట్ర కోణాలు, కీలక కుట్రదారులు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోతుందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అందుకే సీబీఐ కోర్టు ఆదేశాలను సవాల్ చేశామని తెలిపారు. కాగా.. సీబీఐ తరఫు న్యాయవాది కలుగజేసుకుని.. ఇప్పటికే ప్రధాన దర్యాప్తు ముగిసిందని, ట్రయల్ కోర్టు ఆదేశాల మేరకు అదనపు విచారణ నిర్వహిస్తున్నామన్నారు. తుదిదశలో ఉన్న క్రమంలో మళ్లీ అభ్యంతరాలు లేవనెత్తితే కేసును మరింత సమయం సాగదీయడమే అవుతుందని తెలిపారు.

## 12 ఏండ్ల కిందట మోడీ హామీ ఏమైంది..?

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రులు, ఎంపీలు మహబూబ్‌నగర్ సభకు హాజరయ్యారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టుకూ నిధులు కేటాయించ లేదు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఎవరేం చేశారో తేలుద్దాం రండి.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోంది.. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి మరీ బీజేపీని గెలిపించింది.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్నది ఫెవికాల్ బంధం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని స్వయంగా ప్రధాని మోడీయే విమర్శించారని, మరి విచారణ జరపడానికి ఎందుకు వెనకాడుతున్నారని అన్నారు. ఆయనను అరెస్టు చేసే దమ్ము బీజేపీ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. 'అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా ఆరు నెలలుగా సీబీఐ విచారణ ఎందుకు చేపట్టడం లేదని..? ఫార్ములా-ఈ రేసు కేసులో ఐఏఎస్ అధికారులపై విచారణకు అనుమతి కోరితే కేంద్రం నుంచి స్పందన లేదని విమర్శించారు. దీన్ని బట్టే బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయం తేటతెల్లమవుతోందన్నారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డికి ధైర్యముంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు.

**జంట నగరాలుగా వరంగల్-కరీంనగర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై సీఎం స్పష్టమైన హామీలిచ్చారు. కరీంనగర్ నగరాభివృద్ధి కోసం ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామన్నారు. వరంగల్, కరీంనగర్ నగరాలను జంట నగరాలుగా అభివృద్ధి చేస్తామని, ఈ రెండు నగరాల మధ్య డంప్ యార్డు ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని చెప్పారు. 2027లో రాబోయే గోదావరి పుష్కరాల నాటికి బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామన్నారు. ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ప్రకటించారు.

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

కరీంనగర్ గడ్డపై బీజేపీ, బీఆర్ఎస్ ఆటలు సాగనివ్వబోమని సీఎం హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు. 'బండి సంజయ్ ఎంపీగా గెలిచి కరీంనగర్ మున్సిపాలిటీకి రూపాయి అయినా తెచ్చారా?, కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. పేదోళ్ల దేవుడైన సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడానికి కూడా వారికి నామోషీ.. ఇలాంటి నాయకులకు గుణపాఠం చెప్పాలి' అని సీఎం కోరారు.

## దేశ ప్రగతి సాధనలో వెనకడుగు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు



కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.

తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

రిపబ్లిక్

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026

# జిఎన్ఎమ్ పరీక్షల నిర్వహణపై ఆకస్మిక తనిఖీ

## కర్నూలు మెడికల్ కాలేజీలో పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డిఎంఈ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**

కర్నూలు మెడికల్ కాలేజీలో జరుగుతున్న జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జిఎన్ఎమ్) వార్షిక పరీక్షలను కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రంలోని ప్రతి గదిని సందర్శించిన ఆయన, పరీక్షలు ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడు తున్నాయా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలు, కూర్చునే విధానం, వెలుతురు, గాలి, తాగునీటి సదుపాయాలపై





ప్రత్యేకంగా దృష్టి సారించారు.పరీక్షల విధుల్లో ఉన్న ఇన్విజిలేటర్లు మరియు సిబ్బందికి పలు సూచనలు చేసిన డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్, ఇతర వైద్య మరియు పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

## ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తుపై ప్రత్యేక దృష్టి : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 6న ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభ నేపథ్యంలో కలుగొట్ల గ్రామంలో బందోబస్తు విధుల నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఎస్పీ పలు సూచనలు, సలహాలు ఇచ్చి దిశా నిర్దేశం చేశారు. సీఎం పర్యటనలో క్షేత్రస్థాయి అధికారుల నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు సెక్టార్ల వారీగా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు.కేటాయించిన విధుల్లో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ & రూఫ్‌టాప్





ప్రాంతాలు, సీఎం కాన్వాయ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం తదితర ప్రాంతాలలో మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటించే మార్గాల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. చేయవలసినవి, చేయకూడనవి స్పష్టంగా వివరించారు.

అనంతరం హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్‌ను ఎస్పీ పరిశీలించి, భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి కీలక అడుగులు

## రూ.1.05 కోట్లతో 6 పార్కుల అభివృద్ధికి మంత్రి టీ.జీ.భరత్ శంకుస్థాపన







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**

కర్నూలు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు మెరుగైన విశ్రాంతి వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఉద్యానవనాల అభివృద్ధికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ కీలక చర్యలు చేపట్టారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.1.05 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఆరు పార్కుల పనులకు గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా ఒకేసారి ఆరు పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు పార్కుల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. తమ తండ్రి మంత్రిగా ఉన్న సమయంలో అనేక కాలనీల్లో పార్కులకు స్థలాలు గుర్తించి అభివృద్ధి చేశారని, అనంతరం వచ్చిన ప్రజాప్రతినిధులు వాటిపై శ్రద్ధ చూపలేదని పేర్కొన్నారు.

ప్రతి పార్కులో నడకబాటలు, ఓపెన్ జిమ్‌లు, పిల్లలువృద్ధులు సేదతీరే సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకర జీవనశైలే లక్ష్యంగా విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నగరంలో హరిత వాతావరణాన్ని మరింత విస్తరించే చర్యలు కొనసాగుతాయని మంత్రి వెల్లడించారు.నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ45వ వార్డులోని ప్రేమ్‌నగర్ పార్క్-2ను రూ.15 లక్షలతో, 44వ వార్డులోని ఎంపీఎల్ ఎంప్లాయీస్ కాలనీ పార్క్‌ను రూ.15 లక్షలతో, ఎల్ఐసీ కాలనీ పార్క్‌ను రూ.25 లక్షలతో, 24వ వార్డులోని మధుర్‌నగర్ పార్క్‌ను రూ.15 లక్షలతో, 23వ వార్డులోని సీ క్యాంప్ పార్క్‌ను రూ.15 లక్షలతో, 25వ వార్డులోని బిర్లా భావన్ పార్క్‌ను రూ.20 లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, డిసిపి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు కృష్ణలత, పవన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ కోసం నిర్వహించిన సభ విజయవంతం

**మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**నంద్యాల(రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**

రైతులకు, ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కొరకు నిర్వహించిన చలో పోతి రెడ్డి పాడు లో భాగంగా,నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, “పోతిరెడ్డి పాడు“ గ్రామం వద్ద ,కాటసాని రాం భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి గారు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి గారు, నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి గారు, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి గారు, మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి గారు, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా గారు, కాటసాని రామిరెడ్డి గారు,



గంగుల విజయేంద్ర నాథ్ రెడ్డి గారు నందికొట్కూరు వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గారు నందికొట్కూరు ఇంచార్జ్ దారా సుధీర్ రెడ్డి గారు, రాష్ట్ర మార్క్ షెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి గారు నెల్లూరు మరియు రాయలసీమ జిల్లాల శాసన సభ్యులు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ శాసన సభ్యులు, మరియు ,రైతు సంఘాల నాయకులు, వై ఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కుటుమి ప్రభుత్వం మెడలు వంచి రాయల సీమ లిఫ్ట్ ఇరిగేన్ పనులు పూర్తి చేసి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లా రైతులకు, ప్రజలకు అందజేస్తామనిరైతుల సాగు నీటి కోసం, ప్రజల త్రాగు నీటి కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు

సూర్యుడు తూర్పున ఉదయించి, పడమర అస్తమించడం ఎంత వాస్తవమో, ఈ రాష్ట్రం లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి, జగన్ మోహన్ రెడ్డి గారు తిరిగి ముఖ్య మంత్రి కావడం ఖాయం చలోపోతిరెడ్డి పాడు కార్యక్రమంకి భారీగా తరలివచ్చి, విజయవంతం చేసిన రైతులు, రైతు సంఘాల నాయకులు,వై ఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు

# జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన




**గుత్తి ఫిబ్రవరి 0 5 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ జాతియ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోని కొనసాగించాలని కొత్తగా వచ్చిన విబి జిరాంజి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామీణ పేదలకు పని హక్కును కల్పించిన గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఈ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది గ్రామంలో అభివృద్ధికి తోడ్పడింది పురుషులతోపాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చింది వికలాంగులకు పనులు కల్పించింది పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేసింది శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది వ్యవసాయ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తోడ్పడింది ఇప్పుడు వచ్చిన విబి జిరాంజి చట్టం పేదలకు పని హక్కును కాల రాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చందు సిపిఎం కార్యకర్తలు సావిత్రి రవి బాలగిరి నాగరత్నమ్మ నారాయణస్వామి శీను మారి తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు అందుకున్న కెయస్కె సునీల్,రఫీ ని సన్మానించిన డాక్టర్ శాంతిప్రియ.

**గుత్తి ఫిబ్రవరి 05 :( రిపబ్లిక్ న్యూస్)**

అనంత ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 8 వ షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్ ఫెస్టివల్ నిర్వహించిన అనంత షార్ట్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం లో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలలో తమ కంటెంట్ (వీడియోలు/పోస్టులు) ద్వారా ప్రజలను ఆకట్టుకునేల చేసిన గుత్తి



కే ఎస్ కే సునీల్ కుమార్ మరియు రఫీ కి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ (సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్) అవార్డు ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు అందుకున్న సునీల్ మరియు రఫీ ని డాక్టర్ శాంతి ప్రియ హాస్పిటల్ ఎం డి డాక్టర్ శాంతి ప్రియ వారి స్వగృహం నందు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తక్కువ సమయంలోనే గుత్తి పట్టణంలో అన్ని సామాజిక మాధ్యమాల్లో రాణించి ఉత్తమ అవార్డు అందుకున్న సునీల్ మరియు రఫీ కి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని మా తమ్ముళ్లు మున్ముందు కూడా మరెన్నో అవార్డులు,రివార్డులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. అనంతరం కె ఎస్ కే సునీల్ మాట్లాడుతూ.. గుత్తి లో మమల్ని ప్రోత్సహిస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలిపారు.

# బంటనహళ్ గుంతకల్లు బి.టి. రోడ్డుకు మోక్షం

## 4.23 కోట్ల నిధుల మంజూరు పై గ్రామస్తుల హర్షం

**చిప్పగిరి, జనవరి, 5,( రిపబ్లిక్ న్యూస్).**

బంటనహళ్ చిప్పగిరి మండల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. అనంతపురం జిల్లా గుంతకల్లు నుండి కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం బంటనహళ్ గ్రామం వరకు నేరుగా బి.టి. రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులను జారీ చేసింది.రోడ్డు మార్గం గుంతకల్లు-ఆలూరు రోడ్డు నుండి బంటనహళ్ వరకు.దూరం: 6.500 కిలోమీటర్లు.మంజూరైన నిధులు: రూ. 4.23 కోట్లు,ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, “గత ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి లేక గుంతకల్లు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం అని,వర్షాకాలంలో సమస్య మరింత జటిలమయ్యేది అని,గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి మరియు ఇందుకు సహకరించిన నాయకులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు“ అని పేర్కొన్నారు.ఈ రోడ్డు నిర్మాణంతో బంటనహళ్ గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, విద్య, వైద్యం మరియు వ్యాపార రంగాల్లో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది గ్రామ ప్రజలందరి సమిష్టి విజయం అని వారు కొనియాడారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్):-** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని దేవాదాయ శాఖ అధికారులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. గురువారం ఓంకారం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ పాలక మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు చక్రపాణి, మృగపాని శర్మలతో కలిసి



ఓంకార దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పనూరులో ఎమ్మెల్యేకు అందజేశారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసిందిగా విన్నవించారు. అలాగే మండలంలోని శివనంది దేవస్థానం చైర్మన్ మద్ది గారి పుష్పరాజు, స్థానిక కార్యనిర్వహణాధికారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక టిడిపి నాయకులు, అర్చకులతో కలిసి ఎమ్మెల్యేకు అందజేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నారాయణ, ఐత చంద్రశేఖర్, టిడిపి నాయకులు బుల్లెట్ రాఘవరెడ్డి, మురళీధర్ రెడ్డి, కడమలకాలువ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మద్ది గారి భూపాల్, మద్ది గారి పాపయ్య, అర్చకులు భవాని శివశంకర శర్మ తదితరులు పాల్గొన్నారు

# మఠం లో సినిమా షూటింగ్

**మంత్రాలయం, ఫిబ్రవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన దేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో లక్ష్మీ గణేష్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో 'రాయర దర్శిని' కన్నడ చిత్ర షూటింగ్ జరిగింది.శ్రీ రాఘవేంద్ర స్వామి మహిమలు, ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. కొన్ని కీలక సన్నివేశాల్లో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబు దేంద్ర తీర్థులు కూడా కనిపిస్తారని పేర్కొన్నారు. భక్తులు, చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ షూటింగ్ జరుగుతున్న సమయంలో భక్తులు అక్కడున్న ప్రజలు చాలా పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

## -- ఎస్సై మల్లికార్జున



**మంత్రాలయం, ఫిబ్రవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):** మంత్రాలయం నియోజకవర్గం లో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని మంత్రాలయం ఎస్సై మల్లికార్జున వాహనదారులకు సూచించారు.గురువారం ఈ సందర్భంగా సీఐ రామానుజులు ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సు లేని వాహనాలను గుర్తించి రూ. 2405 జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ రమణ, మల్లికార్జున స్వామి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 05,(రిపబ్లిక్ న్యూస్):** సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా జిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని మున్నా నగర్ లో ఉన్న వయోజన విద్యా కేంద్రమును జిల్లా కలెక్టర్ సందర్శించారు.

**భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను గుర్తించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్డీఏ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా వాలంటరీ టీచర్లను, అభ్యసకులను గుర్తించి, వారికి భోదనాభ్యసన ప్రక్రియను అందిస్తున్నట్లు వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక బృందాల సభ్యుల్లో 37,500 మందిని, డీఆర్డీఏ ద్వారా 62,500 మందిని, ఉపాధి హామీ పథకం పరిధిలో 25,000 మంది వేజ్ సీకర్స్ ను అక్షరాంధ్ర కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు మొత్తం 100 గంటలపాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై భోదన అభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం గుర్తించిన వాలంటరీ టీచర్ల ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అవసరమైన పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. భోదనాభ్యసన ప్రక్రియ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, అలాగే మార్చి 29న ఎన్ ఐ ఓ ఎస్, న్యూ ఢిల్లీ వారిచే ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ వయసులో చదువు అవసరమా అనే సందేహాలు పక్కనపెట్టి, అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. తల్లిదండ్రుల చదువు ద్వారా తమ పిల్లల యొక్క చదువు కూడా మెరుగు పడుతుందని, వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచేందుకు అధికారులు, వాలంటరీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అనంతపురము జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు, వయోజన విద్య సిబ్బంది సూర్యనారాయణ, శ్రీధర్, రమణ, లక్ష్మీనారాయణ, లక్ష్మి ప్రసన్న మరియు ఆర్.పి.లు రాణి, సునంద, మాధవి, వాలంటరీ టీచర్ రాజ్యలక్ష్మి మరియు అభ్యాసకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల ద్వారా ప్రజా అభిప్రాయం మెరుగుపడాలి

## చిత్తశుద్ధితో పనిచేసి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలి -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, ఫిబ్రవరి 05 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా ప్రజా అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) మెరుగుపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రజియా సుల్తానా, జిల్లా సరఫరాల అధికారి రవిబాబు, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీఎల్డీఓ శివారెడ్డి, జిల్లాలోని 13 మండలాల సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల వారి సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ చివరి స్థానంలో ఉండటం అత్యంత బాధాకరమని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్యాపిలి, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంతాలు వెనుకబడి ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట అందిస్తున్న సేవల వివరాలతో కూడిన పెద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవినీతికి పాల్పడినట్లయితే ఫిర్యాదు చేయడానికి సంబంధించిన ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్రామ పంచాయతీ సేవలు వంటి అంశాలలో జిల్లాను మరింత మెరుగైన స్థానంలో నిలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ పరిధిలో ప్రతి బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన టాయిలెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్‌ను ఆదేశించారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లాగిన్ ను స్వయంగా ఓపెన్ చేసి, వివిధ శాఖలకు సంబంధించిన ప్రజల అభిప్రాయం కోసం అడిగే ప్రశ్నలను చదివి వినిపిస్తూ, వాటి ఆధారంగా ప్రజా సంతృప్తి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**వెల్దుర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



గురువారం రోజు రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం నందు గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాల దాత నక్కలమిట్ట శ్రీనివాసులు,ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రావతి, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్ , రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు,బాలకృష్ణ,నాగ సురేంద్ర యాదవ్,మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ లు పాల్గొని మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే ల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం చాలా ఆనందంగా వుందని వారు అన్నారు. విద్యార్థులు పూలే అంబేద్కర్ ల ఆలోచనా విధానం తో మహనీయుల అడుగు జాడల్లో నడిచి వారి భవిష్యత్తుని ఉన్నతంగా మార్చుకోవాలని తెలిపారు.తమ జీవిత కాలం మహిళల విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లు అని వారు తెలిపారు.నేటి తరం దంపతులు పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు టీడీపీలో చరిత్రాత్మక ఘట్టం

## తొలి మహిళా అధ్యక్షురాలిగా గుడిసె ఆది కృష్ణమ్మ

**అధ్యక్షురాలిగా గుడిసె ఆది కృష్ణమ్మ బాధ్యతలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు యాదవ్ ప్రమాణం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**

కర్నూలు నగరంలోని ఎంఆర్సి కన్వెన్షన్ హాలులో కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు.




అంతకుముందు జిల్లా పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి, ధర్నా చౌక్‌లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య కార్యకర్తల కోలాహలం నడుమ కన్వెన్షన్ హాలుకు చేరుకున్నారు.

సమావేశం ప్రారంభంలో మంత్రి టి.జి. భరత్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నూతన కమిటీ సభ్యులను వేదికపైకి ఆహ్వానించారు.

కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన గుడిసె ఆది కృష్ణమ్మ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి. నాగరాజు యాదవ్ నియమితులయ్యారు. తొలి మహిళగా ఈ పదవి దక్కడంతో బీసీ వర్గాలు, మహిళా లోకం హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, బీసీ మహిళకు ఈ బాధ్యతలు అప్పగించి గౌరవించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, 2004 నుంచి సాధారణ కార్యకర్తగా పార్టీలో సేవలందిస్తున్న తనను గుర్తించి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఈ బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. "నా ప్రతి అడుగు పార్టీ పటిష్టత కోసమే ఉంటుంది. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా



ముందుండి పోరాడతాను" అని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య కార్యకర్తలకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు వైకుంఠం జ్యోతి, ఎన్. రాఘవేంద్ర రెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, కప్పట్రాల బొజ్జమ్మ, మాన్వి దేవేంద్రప్ప, వై. నాగేశ్వరరావు యాదవ్, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు




**చిప్పగిరి, జనవరి, 5,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల పార్లమెంట్ జనరల్ సెక్రెటరీగా కొండా తులసి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీగా ప్రమాణ స్వీకారం చేసినందుకు మండల నాయకుడు సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం గురువారం శుభాకాంక్షలు తెలిపారు, కొండ తులసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతికి కృతజ్ఞతలు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొండ పెద్దన్న, నారాయణస్వామి, రామదుర్గం వెంకట్, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలు సహాయంతో కోడిపందాల స్థావరంపై మెరుపు దాడి

**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్**



అన్నమయ్య జిల్లా ,చౌడేపల్లి మండలం, బోయకొండ పరిసరాల్లో నిర్వహిస్తున్న కోడిపందాల స్థానాన్ని పోలీసులు రట్టు చేశారు. మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర కు అందిన పక్క సమాచారం మేరకు చౌడేపల్లి మండలం బోయకొండలోని వి.కే రెసిడెన్సి వెనుక భాగంలో రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు నిర్ధారించుకున్నారు. పందెం రాయళ్ళు పోలీసుల రాకడగం నుంచి తప్పించుకోకుండా ఉండేందుకు, పోలీసులు తొలుత డ్రోన్ కెమెరాలను గంగనాతనంలోకి పంపి నిఘా పెట్టారు. అందాలు జరుగుతున్న ప్రదేశాన్ని, నిందితులను డ్రోన్ దీశాల ద్వారా గుర్తించిన అనంతరం డిఎస్పీ నేతృత్వంలోని బృందం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆకస్మికి దాడి నిర్వహించింది. ఇందులో భాగంగా 13 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వీటితోపాటు పందెం సొమ్ము రూ.25,000, ఆరు కోడిపుంజులు, 13 మొబైల్ ఫోన్లు , 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అదే కాకుండా అక్కడే నాటు తుపాకీ కలిగిన నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని, నిందితులపై ఇప్పటికే సంబంధిత సెక్షన్ కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేసినట్లు చౌడేపల్లి ఎస్.ఐ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్ యస్ ఓ.యఫ్ లో 3 గోల్డ్ మెడల్స్ సాధించిన శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థులు.

**లెవెల్-2 నేషనల్ కు ఎంపికైనా మరో 7 గురు విద్యార్థుల ఎంపిక**
**గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందించిన శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్.**





**పాములపాడు ఫిబ్రవరి 5 రిపబ్లిక్ న్యూస్:-**
సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్ 2025–26 పరీక్షల్లో శ్రీ వివేకానంద విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి 3 గోల్డ్ మెడల్స్ సాధించారు. అలాగే జోనల్ స్థాయిలో మరో ఏడు మంది విద్యార్థులు డిస్టింక్షన్ లెవెల్ టూ కి ఎంపికయ్యారు. 72 దేశాల్లో 96,466 పాఠశాల ల్లో సైన్స్ ఒలంపియాడ్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ పోటీలో లెవెన్ వన్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లెవెల్– 2, 2025–26 కు అర్హత సాధించారు. ఈ నెల 8వ తారీఖున కర్నూల్ లోని మాంటిసోరి ఏ క్యాంపు హైస్కూల్లో యస్ ఓ యఫ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో జాతీయస్థాయి పరీక్షల్లో పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 4వ, 6వ, 7వ, 9వ తరగతుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ఎంపికై పాఠశాలకు గర్వకారణమయ్యారు అలాగే అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ తో పాటు.. నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ వంటి ఇతర ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం విశేషం అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో4వ తరగతి ఎం.ధోయా జాక్షి జూటూరు6వ తరగతి, జి.వెంకట ఫణీంద్ర, తూడిచర్ల. వి. సింధు కృష్ణా నగర్, పి.వైష్ణవి తూడిచర్ల. జి.తమన్ బన్నూరు బి.నాగేంద్రుడు పాములపాడు. 9వ తరగతి కె.కావ్య చెలిమిళ్లగ్రామాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అంతర్జాతీయసైన్స్ ఒలంపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు. బి.నాగేంద్రుడు. 6వ తరగతి,.వి.సింధు 6వ తరగతి.4 వ తరగతి యం.తోయ జాక్షి వ్యక్తిగత గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని కరస్పాండెంట్ ఆర్ యస్ ఆర్.గోపాల్, బీసీ సంఘం అధ్యక్షులు రాయపాటి మురళి మోహన్ లు ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శనం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# అక్రిడిటేషన్‌ల సమస్యను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి యుజెఎఫ్ విజ్ఞప్తి








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 5)**
కర్నూలు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు. రాజశేఖర్ డిమాండ్ చేశారు.కల్లూరు బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించిన యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) కర్నూలు జిల్లా కమిటీ నూతన కార్యవర్గ సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ అంగీకారంతో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపికైన అనంతరం వారు మాట్లాడారు. అక్రిడిటేషన్ కమిటీ పనితీరులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, దీనిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని తక్షణమే కమిటీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.జనవరి 31తో అక్రిడిటేషన్‌ల గడువు ముగిసిన నేపథ్యంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వర్కింగ్ జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అక్రిడిటేషన్‌లను రిన్యూవల్ చేయాలా? లేక కొత్త అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాలా? అనే అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ సమావేశానికి యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, న్యాయ సలహాదారులు గురుప్రసాద్, కల్లూరు మండలం మాజీ అధ్యక్షులు పి.బి. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ నెల 24న నిర్వహించిన వార్షికోత్సవ సభను విజయవంతం చేసిన జర్నలిస్టులు, జిల్లా కమిటీ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే ఈ నెలలో జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం కంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం నూతన కమిటీ ఎన్నికల ప్రకటన నిర్వహించి, నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.

ఏపీ పి.సి.సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో

# ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర

## యాత్రలో భాగంగా పుంగనూరు విచ్చేసిన షర్మిల రెడ్డి



**పుంగనూరు ఫిబ్రవరి 05 ప్రజా రిపబ్లిక్ న్యూస్ :**
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంను దేశ వ్యాప్తంగా పునరుద్ధరణ చేయాలని, కేంద్రం అమలులోకి తెచ్చిన కొత్త చట్టం వల్ల కూలీలకు నష్టం చేకూరుతోందని కాంగ్రెస్ పార్టీ నిరసిస్తూ దేశ వ్యాప్తంగా నిరసన తెలుపుతున్న నేపథ్యంలో ఏపీ పి.సి.సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర చేస్తున్న క్రమంలో అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి , పుంగనూరులో ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర లో భాగంగా గురువారం షర్మిల రెడ్డి పుంగనూరుకు విచ్చేశారు. కేంద్రంలో కానీ,రాష్ట్రం లో కానీ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అలాగే మహాత్మా గాంధీ పేరును తుడిసిపెట్టాలని ఆలోచిస్తున్నారని ఈ సందర్భంగా వాపోయారు.ఉపాధి హామీ పథకం కోసం ఇప్పటివరకు కేంద్రమే నిధులు మంజూరు చేస్తున్నా, ఇప్పుడు మాత్రం కొత్త పథకం అమలు కోసం రాష్ట్రం 40 % , కేంద్రం 60% నిధులు సమకూర్చాలని తెలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి ఓకే చెప్పారని గత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని దాదాపు 11 వేల కోట్ల అప్పుల్లోకి తీసుకొచ్చారని, అలాంటప్పుడు ఈ పథకానికి 40% నిధులు ఎలా సమకూరుస్తారని ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర లో మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్, నియోజకవర్గ ఇన్చార్జ్ మురళి మోహన్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి మహోత్సవ గోడ పత్రికలు విడుదల

## విడుదల చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్



**అనంతపురం ఆధ్యాత్మికం, ఫిబ్రవరి 05, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా గుత్తి మండలం సేవాగడ్ లో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ నెల 13 నుంచి 15 వరకు మూడు రోజులపాటు సేవాలాల్ ఉత్సవాలు జరగనున్న సందర్భంగా గురువారం గిరిజన సంఘాల నాయకులు, జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ తో కలిసి సేవాలాల్ జయంతి మహోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం గిరిజన నాయకులు శివకుమార్ నాయక్ , ఏ బి బి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గోరంట్ల జడ్పిటిసి పాలే జయరాం నాయక్, వెంకటరమణ నాయక్ ఏ బి బి ఎస్ ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈనెల 13 నుంచి 15 వరకు జరిగే సేవాలాల్ ఉత్సవాలకు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు.వివిధ రాష్ట్రాల నుంచి బంజారాలు గుత్తి మండలంలోని సేవగడ్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు బంజారాలు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, ధనుంజయ నాయక్ చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# రైల్వే సౌకర్యం కల్పించాలి

## --సీపీఐ నాయకులు డిమాండ్




**మంత్రాలయం, ఫిబ్రవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన దేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచినమంత్రాలయానికి రైల్వే సౌకర్యం కల్పించాలని సీపీఐ నేత భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నందున ఈ సౌకర్యం అవసరమన్నారు. ఆర్డీఎస్ కుడికాలువ పనులకు నిధులు ఇచ్చి వెంటనే ప్రారంభించాలని కోరారు. రాఘవేంద్ర కూడలిలో పార్టీ నాయకులతో కలిసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాబ్రిల్, మస్తాన్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రహ్లాదుడికి తెప్పోత్సవం



**మంత్రాలయం, ఫిబ్రవరి, 5,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన దేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబు దేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అర్చకులు ప్రహ్లాదుడికి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు.శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ప్రాంగణం నుంచి పరిమళ పుష్కరిణి వరకు స్వామివారిని హంస వాహనంపై ఊరేగించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు తెప్పోత్సవంతో అధిష్టించిన ప్రహ్లాదుడికి మంగళహారతులు ఇచ్చారు. అంతకుముందు మూల బృందావనానికి విశేష పంచామృత విశేషాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర విజయవంతం కోసం కార్యాచరణ

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

## హజ్ యాత్ర- 2026 ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష




**విజయవాడ, ఫిబ్రవరి 5( రిపబ్లిక్ న్యూస్):**
పవిత్ర హజ్ యాత్ర కు వెళ్లే భక్తులందరికీ సకల సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా అన్ని చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. గురువారం హజ్ యాత్ర -2026 ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విజయవాడ నగరంలోని లబ్బీపేట పద్మశాలీయ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమీక్షకు మైనారిటీ మంత్రి ఫరూక్ హాజరయ్యారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా, సభ్యులు, ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫారూక్ షుబ్లీ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల హజ్ సొసైటీలు, హజ్ యాత్ర ఇన్ స్పెక్టర్లు, శిక్షకులు, తదితరులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారందరికీ యాత్ర విజయవంతం కోసం, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, రవాణా, వసతి , భద్రత తదితర ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు. జిల్లాల వారీగా ఉన్న హజ్ సొసైటీలు తమ తమ పరిధిలో హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్, యాత్రలో అవలంబించవలసిన విషయాలపై కూలంకషంగా వివరించేందుకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇమిగ్రేషన్, మక్కాయాత్రలో అక్కడి వసతుల సౌకర్యాలు తదితర ఏర్పాట్లపై గత ఏడాది తరహాలోనే ఇన్ స్పెక్టర్లు దగ్గరుండి చూసుకోవాలని ఆదేశించారు.

**విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి వెళ్లే వారందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం**

విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందించే ఒక లక్ష రూపాయల ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు మంజూరు చేసిందనే విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆదాయం తో నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాల నుండి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి హజ్ కి వెళ్లే వారంతా ఇకముందు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ప్రథమ ప్రాధాన్యతగా ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ప్రత్యేక సమీక్షా సమావేశంలో హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం



# డాక్టర్.కోణంకి శ్రీధర్ కు ఆర్మీ పురస్కార అవార్డు

### అవార్డు అందజేసిన పూర్వ సైనిక సేవా సమాజం

**అనంతపురం వైద్యం, ఫిబ్రవరి 05, ( రిపబ్లిక్ న్యూస్ ):** కరోనా సమయంలో శ్రీ లక్ష్మి ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో ప్రజలకు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను ఆర్మీ పురస్కార అవార్డు డాక్టర్ కోనంకి శ్రీధర్ కు దక్కింది. తిరిగి ఇప్పుడు అనంతపురం డాక్టర్ కోనంకి శ్రీధర్ ఆర్మీ అవార్డును అందుకున్నారు. అందులో భాగంగా భారతదేశ 77వ జాతీయ ఆర్మీ డే వేడుకలను విజయవాడ లయన్స్ ఇంటర్నేషనల్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా అనంతపురం శ్రీ లక్ష్మీ ఎముకలు,నరముల ఫిజియోథెరపీ వైద్య కేంద్రం,పది రూపాయల డాక్టర్ .కోనంకి శ్రీధర్ చౌదరి పూర్వ సైనిక సేవా సమాజం ఆర్మీ పురస్కారం అవార్డును అందజేశారు.వివిధ రంగాల్లో సమాజానికి సేవ చేసినటువంటి వారిని గుర్తించి, ఈ అవార్డు ఇవ్వడం జరిగింది.ఆర్మీలో పని చేసినటువంటి అనేకమంది సుబేదార్లు, మేజర్లు, అధికారులు, వారి అందరి సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా రెండవసారి డాక్టర్ .శ్రీధర్ ఇండియన్ ఆర్మీ అవార్డు అందుకోవడం




విశేషం. గతంలో కూడా 2023 సంవత్సరంలో కరోనా(కోవిడ్-19) మొదటి, రెండో దశలో ప్రజలకు సేవ చేసినందుకు గాను, మరలా ఇప్పుడు పది రూపాయల




సేవ చేస్తున్నందుకు గాను వాటిని గుర్తించి ఈ అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా సైనికులు అసోసియేషన్ మాజీ ఆర్మీ భద్రతా సిబ్బందికి , అధికారులకు, న్యాయమూర్తులకు మహిళా మాతృమూర్తులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కోనంకి శ్రీధర్ మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ డే వేడుకల సందర్భంగా ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందినటువంటి మురళి నాయక్ గారికి ఈ అవార్డును అంకితం ఇస్తున్నానని తెలియజేశారు.అదేవిధంగా నాకు ఈ అవార్డు రావడానికి కారణమైనటువంటి జిల్లా ప్రజలకు, పూర్వ పేషెంట్లకు,గురువులకు, తల్లిదండ్రులకు, దైవ సమానులకు,పెద్దలకు ,పాత్రికేయులకు, ఆర్మీ మాజీ సైనికులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు పిలుపు



**కడప ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**గురువారం రోజు,యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యు టీ యు సి )రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 27, 28 తేదీలలో హిందూపురంలో ఘనంగా నిర్వహించనున్నట్లురాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఈ మేరకు కడప నగరంలోని ఆర్ ఎస్ పి కార్యాలయంలో పి ఎస్ యు, ఆర్ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, కళ్యాణ్ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు, కార్మిక నాయకులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, నిర్మాణ కార్మికులు మరియు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగం, కనీస వేతనాల అమలు లోపాలు, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మికులపై పడుతున్న భారం, ప్రైవేటీకరణ విధానాల కారణంగా కార్మికుల ఉద్యోగ భద్రతకు ఏర్పడుతున్న ముప్పు వంటి ప్రధాన అంశాలపై ఈ మహాసభల్లో సమగ్ర చర్చలు జరుగనున్నాయని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రతా పథకాల అమలు, కార్మిక సంక్షేమం, పెన్షన్ సౌకర్యాలు, మహిళా కార్మికుల భద్రత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు తదితర అంశాలపై తీర్మానాలు ఆమోదించనున్నట్లు వెల్లడించారు.దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం అవసరమని, కార్మికుల హక్కులను రక్షించుకోవాలంటే సంఘటిత శక్తి అత్యవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని యూనియన్ నాయకులు తమ తమ ప్రాంతాల నుంచి ప్రతినిధులను పెద్ద సంఖ్యలో సమీకరించి మహాసభలకు హాజరు కావాలని సూచించారు.

మహాసభల సందర్భంగా కార్మిక ఉద్యమ భవిష్యత్తు దిశ, పోరాట కార్యాచరణ, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి బలమైన సందేశం వెళ్లేలా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు గోపి, ఆనంద్, అయ్యన్న, నరేంద్ర,అయ్యస్వామి,మునిస్వామి, నరసింహారావు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కోసం ఇక్కడ వైసీపీ సభ

## అది రాయలసీమ ఎత్తిపోతల కాదు, నెల్లూరు ఎత్తిపోతల పథకం

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మిడుతూరు ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రాయలసీమ పేరుతో వైసీపీ ప్రజా ధనం దోసుకునేందుకే నెల్లూరు ఎత్తిపోతల.వైసీపీ లూట్ మార్ రాజకీయం చేస్తోంది.మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళ్లు తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని, రాయలసీమను వైసీపీ నయవంచన చేసిందని, రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.గురువారం నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు.జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ. 60 కోట్ల కు మరమ్మాతులకు ఖర్చు చేయాల్సి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యం గా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసీపీ సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని, అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదనీ, క్యూసెక్కులు అంటే తెలియని



వాళ్లు వైసిపిలో ఉన్నారనీ, సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలధీశారు. రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, వైసీపీ లో క్యూసెక్కు, టీ ఎం సి లకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు.రాయలసీమ పేరుతో జగన్ దోసుకున్న నిధులు జగన్ నుంచి రికవరీ చేసి పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు.దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణ తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, జి ఎన్ ఎస్ ఎస్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టులు చేపట్టారని బైరెడ్డి గుర్తు చేశారు.మన రాయలసీమ బిడ్డ, పులివెందుల బిడ్డ న్యాయం చేస్తారు అనుకుంటే జగన్ పాలనలోనే రాయలసీమ ఎక్కువ




మోసపోయిందని, నయవంచనకు గురైందని, రాయలసీమ పేరుతో వైసీపీ దోపిడీకి పాల్పడిందని బైరెడ్డి తీవ్ర ఆరోపణ చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరచిపోయారని, కడప జిల్లా లోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్లు ఒక్క ఎకరాకు పారుదల లేకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు, జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు ఇస్తుందని జగన్ ఇది రైతులను మోసం చేయడం కాదా అని బైరెడ్డి నిలధీశారు. రాయలసీమ ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చి వారిని విస్మరించడం వల్లే రాయలసీమ లో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని బైరెడ్డి అన్నారు.

ఇప్పటికైన వైసీపీ నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు రోళ్లపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, కోట మురళి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

# లక్షకుంకుమార్చన అత్యంత వైభవం గా రెండవరోజు పూజా కార్యక్రమం

**చౌడేపల్లి ఫిబ్రవరి 05 రిపబ్లిక్ న్యూస్:**
మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం దిగువపల్లిలో వేలసియున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆద్వర్యములో గురువారం రెండవ రోజు అత్యంత వైభవముగా లక్ష కుంకుమార్చన కార్యక్రమము ప్రారంభించబడినది. సదరు లక్ష కుంకుమార్చన కార్యక్రమములో ఉభయదారులుగా 108 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిద్ధి కొరకు పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన



ఉభయదారులకు మరియు భక్తాదులకు ఉచిత అన్నదానము చేయడము జరిగినది. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు ఏకాంబరం, అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ప్రెస్ సోషల్ మీడియా సొసైటీ పోస్టర్ల ఆవిష్కరణ

### ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జగదీష్




**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 05, (రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ సోషల్ మీడియా సొసైటీకి చెందిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు మనియార్ దాదాసాహెబ్,జిల్లా కలెక్టర్ తో కలిసి గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్పీ జగదీష్ ఐపీఎస్ చేతుల మీదుగా కూడా సోషల్ మీడియా సొసైటీ గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు.

**జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి :**ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మనియార్ దాదాసాహెబ్, ఉపాధ్యక్షులు సాకే బాల పెద్దన్న మాట్లాడుతూడ రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సోషల్ మీడియా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అధికారులను కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఛానల్ ప్రతినిధులకు గుర్తింపు తీసుకురావాలి :** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులకు కూడా గుర్తింపు తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోషల్ మీడియా ఛానళ్లకు స్పష్టమైన విధివిధానాలు తీసుకువచ్చి ప్రభుత్వ పరంగా ప్రోత్సహించాలని సొసైటీ ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తలారి చంద్రశేఖర్, జి.ఎం. మురళీకృష్ణ, రమేష్, కే. మధుసూదన్, హరినాథ్ వేదాద్రి, రాజేష్, మహబూబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# శకునాల గ్రామంలో బాలికల అవగాహన కార్యక్రమం

**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో గురువారం రోజునజాతీయ బాలిక దినోత్సవం 2026 అవగాహన కార్యక్రమం శకునాల హై స్కూల్ నందు ICDS డిపార్ట్మెంట్, మహిళా పోలీస్ & అంగన్వాడీ టిచర్స్ నిర్వహించారు బాలిక విద్య & బాల్య వివాహ నిరోధ చట్టం గురించి వివరించారు బాలికలు చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం




చట్టరితం నేరం అని గ్రామంలో తెలియజేయడం జరిగింది, బాల బాలికలక వారి తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు,శకునాల గ్రామం లో చిన్న వయసులో పెళ్లి చేయకూడదని వారి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది బాలికల తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది వారిచే ప్రతిజ్ఞ చేయడం జరిగింది

# తిరుపతి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు ఏర్పాట్లు

### మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు

### భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాశివరాత్రి ఏర్పాట్లు



**తిరుపతి ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఉద్దేశ్యంతో తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, టిటిడి ఎస్ఓ శ్రీ మురళీకృష్ణ, ఐపీఎస్. టిటిడి జేఈవో శ్రీ వీరబ్రహ్మం, ఐఏఎస్., గారు సంయుక్తంగా ఉన్నతాధికారులతో కలిసి కపిలతీర్థం మరియు అనుబంధ ఆలయాలను పరిశీలించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ నియంత్రణ,



పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, క్యూలైన్లు మరియు ఇతర మౌలిక వసతులపై క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అలాగే శ్రీనివాస మంగాపురం, గుడిమల్లం, తదితర ఆలయాలను కూడా సందర్శించి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు.మహాశివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

# ఎమ్మిగనూరులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటన

### మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణ



**ఎమ్మిగనూరు ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం రోజు కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. కలుగట్లలో జరిగే మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి 11.30 గంటలకు కలుగట్ల చేరుకుంటారు. గ్రామసభలో పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు రైతులతో ముఖాముఖి చర్చిస్తారు. చివరిగా కలుగట్లలో జరిగే పార్టీ క్యాడర్ మీటింగ్‌కు హాజరవుతారు. సాయంత్రం 5.30 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ వఛ్జ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. అయితే, కలుగట్ల గ్రామంలో 1,178 మంది రైతులకు శుక్రవారం కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు

# 4వ వార్డ్ లో జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్.







**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 4 ( పబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్ గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మనది చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశాడు. అభివృద్ధి అంటే మంత్రి దామోదర్ రాజనర్సింహ చేపట్టినటువంటి ఎన్నో మన ఆందోళన్ నియోజకవర్గంలో కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. మన వార్డ్ అభివృద్ధి కావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎనగండ్ల కిష్టయ్య, ఎలాగోరి సత్తయ్య , కిషోర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాయిపేట గ్రామంలో దుర్గామాత గుడిఆవరణ స్థలంలో మహిళా సమైక్య భవనాన్ని నిర్మించడాన్ని నిలిపివేయాలని గ్రామస్తుల వినతి




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 5( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలో దుర్గామాత గుడి ఆవరణ స్థలంలో మహిళా సమైక్య భవనాన్ని నిర్మిస్తున్న పనిని వెంటనే ఆపివేయాలని గ్రామస్తులు మండల ఎంపీడీవో మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ సంవత్సరాల నుంచి గ్రామ శివారు ప్రాంతంలో ఎవరి పొలాల్లో నైతే పశువులు పంటను నాశనం చేసిన సందర్భంలో అక్కడున్న పశువులను గ్రామ పంచాయతీ ఆవరణ లో ఉన్నటువంటి గ్రామ బంజరు దొడ్డి ప్రాంత లో ఈ పశువులను ఉంచేవారు మరుసటి తెల్లారి రోజున గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలు పెద్దలు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్ గ్రామపంచాయతీ దగ్గర జరిగిన పంట నష్టాన్ని పరిగణిస్తూ ఆ పశువుల కాపరి లేదా పశువుల ఎవరి సొంతంగా ఉంటాయో వారిపై నష్టపరిహారం కింద చేసిన నష్టానికి శిక్ష కింద వర్తిస్తూ నష్టపరిహారం చెల్లించమని చెప్పి ఆ తర్వాత ఆ పశువుల కాపరి లేదా ఆ పశువుల సొంత యజమాని బంజర్ దొడ్డిలో ఉన్నటువంటి పశువులను అప్పజెప్పేవారు అలాంటిది ఇప్పుడు గ్రామంలో బంజరు దొడ్డి అనేది లేకుండా పోవడం చాలా గ్రామానికి ఇబ్బందికరంగా ఉంటుందని అదేవిధంగా బంజరు దొడ్డి ఉన్న స్థలంలో దుర్గామాత గుడి స్థలాన్ని ఆనుకొని ఉన్నటువంటి ఈ యొక్క స్థలంలో గ్రామంలో ఎన్నో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ కాళీ ఉన్న స్థలాలను పర్యవేక్షణలోకి తీసుకోకుండా ఎలాంటి గ్రామసభ తీర్మానం లేకుండా గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ఆ స్థలంలో నిర్మించడం సరైన పద్ధతి కాదు వేరే చోట నిర్మించాలని ఆ స్థలంలో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనాన్ని నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని గ్రామ ప్రజలు రాతపూర్వకంగా పంచాయతీ కార్యదర్శి కి విరితి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బుడ్డొల్ల రవిశంకర్ దండు బీరప్ప తెనుగు రాజయ్య ఆర్ సత్యనారాయణ పన్యాల మల్లేశం పెద్ద గొల్ల రాములు చాకలి మల్లేశం అభిబ్ వార్డు మెంబర్ పన్యాల శ్రీశైలం మైసగొల్ల రమేష్ కలాలి రవి గౌడ్ శంకర్ గౌడ్ పన్యాల రాజు దేవయ్య పెద్ద గొల్ల బీరప్ప మైస గోల్ల నర్సింలు తెనుగు యాదయ్య చాకలి బాబు మల్లేశం మంతూరి వీరేశం మహబూబ్ తెనుగు నర్సింలు పెద్ద గొల్ల నర్సింలు తెనుగు నవీన్ మంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అందోల్ జోగిపేట కౌన్సిలర్ అభ్యర్థి బరిలో ఉన్న వారికి అవగాహన సదస్సు.

## శాంతియుతంగా ప్రచారాలు చేసుకోవాలి. -జోగిపేట సీఐ అనిల్ కుమార్.




**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 5 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల భాగంగా కౌన్సిలర్ అభ్యర్థి బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల నియామవళి నిర్వహణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా ప్రచారాలు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్నికల పరిశీలకులు పి శ్రీనివాస్, డిటి అనుదీప్, ఎంపీడీవో, నోడల్ ఆఫీసర్ బిక్షపతి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల బరిలో 2వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి జిన్నా విజయ్ కుమార్ కు మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 5( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారాలు జోరాందుకున్న సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన రెండవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జిన్నా విజయ్ కుమార్ కు మద్దతుగా రెండో వార్డులో ఇంటింటి ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేసి జిన్నా విజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరెండున్నర సంవత్సరాలు కావస్తున్న అడ్డగోలు హామీలతో ఆరు గ్యారెంటీలని బోగస్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు వారిచ్చినటువంటి హామీలు ఒక్కటి కూడా అమలు చేయకపోవడం ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కెసిఆర్ ప్రభుత్వ పాలనలో నేరుగా ప్రజల వద్దకే పాలన రైతుబంధు పథకం రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతన్నలకు 24 గంటల కరెంట్ కెసిఆర్ కిట్టు ప్రభుత్వ దావకానాలను ప్రైవేటు దావఖానాలకు దీటుగా ప్రభుత్వ దావకానాలను నడిపిన విధానం కెసిఆర్ ప్రభుత్వం అదే కాకుండా రైతన్నలకు మిషన్ కాకతీయ ద్వారా ప్రతి చెరువును నిండుకుండలా నింపి పంటను సకాలంలో పండించే విధంగా వారెంతో కృషి చేశారని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ద్వారా మంచినీటి సదుపాయం లాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులు గెలుచుకున్న నేతగా నిలిచిన కెసిఆర్ మీద మనకున్న అభిమానంతో మీ అమూల్యమైన ఓటును జిన్నా విజయ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి రెండో వార్డ్ కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపిస్తారని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగడానికి వస్తే మనకు బాకీ ఉన్నటువంటి డబ్బులను మనకు చెల్లించిన తర్వాత నీ ఓటు అడగాలని వారిని నిలదీయాలని మీకు ఓటు అడిగే నైతికహక్కు లేదని వారిని ప్రశ్నించాలని వార్డులో ఉన్న ప్రజలందరిని ఆయన విజ్ఞప్తి చేయడం జరిగింది

# ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ దళం.

## గత ప్రభుత్వంలో మన వార్డుకు డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చాం.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే మళ్ళీ చూపిస్తా.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగరత్నం గౌడ్. భవాని






**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 5 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 8వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగరత్నం గౌడ్ ఇంటింటి ప్రచారంలో ప్రజల మధ్యలోకి దూసుకుపోతున్నాడు. గత ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు మన వార్డ్ కీ డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాం. మళ్లీ అవకాశం వస్తే ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన వారికి పింఛన్లు ఇచ్చే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గెలిచి ఇప్పటివరకు ఆరోగ్యారెంటీలను అమలు చేయలేకపోయింది. ఇలాంటి ప్రభుత్వం మాటలకే తప్ప అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఓటు అడగడానికి వస్తే వాళ్ళను గట్టిగా నిలదీసి 6 గ్యారంటీలు అమలు చేయండి అప్పుడు ఓటు అడగండి అని ప్రజలకు ఆయన తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో భవాని నాగరత్నం గౌడ్, మాజీ ఎంపీపీ బాలయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు.









**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 5 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లెలో రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్, డి ఆర్ యు సి సి సభ్యుడు తల్లి భరత్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైభవంగా గురువారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం ఓబులవారిపల్లి సర్పంచ్ నూక జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం, ఓబుల్ వారి పల్లెలో
మౌలా గెస్ట్ హౌస్ లో ఉదయం ఈ వేడుకలను నిర్వహించడం జరిగినది వినూత్నంగా ఐఫోన్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, భరత్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేయగా, సర్పంచ్ జైపాల్ రెడ్డి ఆయనకు స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఉదయాన్నే కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఓబులవారిపల్లెలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు కార్యక్రమంలో ఆయన పాల్గొనడం జరిగినది అభిమానులు కార్యకర్తలు ఆయనకు స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మిత్రుడు భరత్ కుమార్ రెడ్డి ఓబులవారిపల్లె మండలం మంగంపేట పంచాయతీ కాపు పల్లెలో మధ్యతరగతి కుటుంబం లో జన్మించాడని, చిన్నతనం నుండి మంచితనం మానవత్వం కలిగిన వ్యక్తి భరత్ కుమార్ రెడ్డి అని ఆయన మంచితరమే వైఎస్ఆర్సిపి పార్టీలో రాయలసీమ బూత్ కమిటీ కన్వీనర్ గా ప్రస్థానం కొనసాగిస్తూ, డి ఆర్ యు సి సి సభ్యుడిగా ప్రజా సేవ చేస్తూ అందరి మన్ననలు అందు కొంటున్నారని, ఇంకా ఉన్నత పదవులు అందుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు, అనంతరం పేద మహిళలకు భరత్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సుమారు వందమందికి చీరలు పంపిణీ చేయడం జరిగినది, ఓబులవారిపల్లె కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మంగంపేట జీసస్ క్రైస్ట్ చర్చిలో పేదలకు బట్టలు పంపిణీ చేయడం జరిగినది, అలాగే రైల్వే కోడూరులో నిర్వహించిన వేడుకలో ఆయన పాల్గొని పేదలకు బట్టలు పంపిణీ చేయడం జరిగినది, ఓబులవారిపల్లి మంగంపేట, రైల్వేకోడూరు ఈ ప్రాంతాలలో నిర్వహించిన పుట్టినరోజు కార్యక్రమంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు అన్నదాన కార్యక్రమం అభిమానులు నిర్వహించడం జరిగినది
ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇంతటి అభిమానాన్ని నాపై చూపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభిమానికి శ్రేయోభిలాషికి మిత్రులకు నా కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇలాగే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడుకుంటానని నా స్థాయి వరకు ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా ముందు వరుసలో నేనే ఉంటూ వారికి అండగా నిలబడతానని అన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలకు అభిమానులకు హామీ ఇచ్చారు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ జైపాల్ రెడ్డిమైనారిటీ నాయకులు షేక్ మస్తాన్ అలీ మాజీ ఎంపీటీసీ ఖలీల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, గ్రామస్తులు నిఖిల్ కొట్టే, చంద్రశేఖర్ రెడ్డి గోపి,మాజీ ఎమ్మెల్యే జీవీ ప్రసాద్ కుమారుడు వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్యే చెన్నయ్య కోడలు అన్నపూర్ణాదేవి,పవన్ రెడ్డి మహేష్ అజీమ్ శివ రమేష్ హంపి శ్రీను సుధా మహమ్మద్ నరేంద్ర షఫీ దివాకర్ రెడ్డి హేమంత్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

# మంచు మోహన్ బాబు మంచు విష్ణు లను తక్షణమే అరెస్టు చేయాలి

## గోశాల దేవి డిమాండ్.






**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 5 రిపబ్లిక్ న్యూస్.**
మంచు మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అధిక ఫీజులు,అక్రమాలపై గలం విప్పడానికి జిల్లా కలెక్టరు కార్యాలయానికి వెళు తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వినోద్ లను తన అనుచరులతో దాడి చేసి కిడ్నాప్ చేసిన మంచు మోహన్ బాబు, మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోసాల దేవి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నల్లకదిరిగల శాంతయ్య గురువారం రైల్వే కోడూరు లో జరిగిన ఒక కార్యక్రమంలో డిమాండ్ చేశారు, తిరుపతి జిల్లాలోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కళాశాలలో సరైన అనుమతులు, మౌలిక సదుపాయాలు లేకుండానే కళాశాలలు నడుపుతున్నారని. ఈమధ్య కాలంలోనే ఉన్న తిరుపతి లో దీూ= జూనియర్ కళాశాలలో తులసి రెడ్డి అనే వ్యక్తి అనుమానస్పదంగా ఆత్మహత్య చేసుకోవడం, నిన్న ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో కార్డియాలజీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని భీష్మాంజలి కళాశాలకు వెళ్లకుండా హాస్టల్లో గదిలోనే ఉరి వేసుకోవడం జరిగింది. కళాశాల సిబ్బంది వేధింపుల వలనే విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమని తెలుస్తుందని అన్నారు, ఈనే పద్యంలో కళాశాలలో జరుగుతున్నటువంటి అక్రమాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నేతలను కిడ్నాప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీ విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మంచు మోహన్ బాబు, విష్ణు ల పై లోతైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు, అదే నిజమైతే ఆయనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని వెంటనే విద్యానికేతన్ లో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం సిట్ ద్వారా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, కిడ్నాప్ గురైన విద్యార్థి సంఘ నేతల విడుదలకు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిగమాల రమేష్, పెనగలూరు మండల కాంగ్రెస్ నాయకులు మోడపోతుల నరసింహులు ,రైల్వే కోడూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ, పెనగలూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తూరు అనిల్ కుమార్, చిట్వేల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
:-- గాంధీ విగ్రహం వద్ద సిఐటియు, యస్ యఫ్ ఐ నిరసన :--యం బి యు లో తిరుగుతున్న అక్రమాలతో నిరసన తెలియజేయడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను దాడి చేసి కిడ్నాప్ చేసిన మంచు మోహన్ బాబు, మంచు విష్ణు లను అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ, సిఐటియు గురువారం రైల్వే కోడూరు పట్టణంలోని గాంధీవిగ్రహం వద్ద సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ లతీఫ్ కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై నిరసన తెలియజేయడానికి వెళుతున్న సంఘం నాయకులను దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీని రాష్ట్రప్రభుత్వం ఆదుపులకు తీసుకొని నడిపించాలని మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేసిన 27 కోట్ల రూపాయలను వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి ఇవ్వాలని సంఘ నాయకులకు ఎలాంటి హాని తలపెట్టిన తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పండుగొల్ల మణి, సిఐటియు నాయకులు మూడు సుబ్బరామయ్య మండల సహాయ కార్యదర్శి నగిరిపాటి ఆనంద తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ విష్ణునందీశ్వర ఏమిటీ దుస్థితి?


పాలరాతితో ప్రతిష్టించిన నంది విగ్రహం

- నవనందుల్లో ప్రధానమైన క్షేత్రంగా కృష్ణనంది ప్రసిద్ధి
- ఆలయ ప్రతిష్ట దెబ్బతీసేలా కోనేరు అపరిశుభ్రత
- కోనేరు సుందరీకరణ కోసం
- జిల్లా కలెక్టర్ రూ5 లక్షల ప్రత్యేక నిధుల కేటాయింపు
- అయినా ప్రారంభం కానీ ఆలయ అభివృద్ధి పనులు
- త్వరలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- ప్రతి యేట బ్రహ్మోత్సవాలకు వేలాదిగా భక్తులు
- ఇవేమీ పట్టని ఆలయ అధికారులు


శ్రీ విష్ణు నందీశ్వర ఆలయం



అపరిశుభ్రంగా మారిన కోనేరు దృశ్యాలు

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 5, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రసిద్ధిగాంచిన నవనందుల్లో ప్రధానమైన విష్ణు నందీశ్వర క్షేత్రం (కృష్ణ నంది) అతిపురాతన క్షేత్రం. ఈ క్షేత్రం బండి ఆత్మకూరు మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో తెలుగు గంగ ప్రధాన కాలువ పక్కన వెలసి ఉంది.భక్తులు మహానంది నుంచి ఓంకారం వెళ్లే రోడ్డు మార్గంలో శ్రీ విష్ణు నందీశ్వర స్వామి ఆలయంను దర్శిస్తారు. ఈ ఆలయంలో ఎక్కడ లేని విధంగా ఆలయ ముఖద్వారం ఎదుట పాలరాతితో ప్రతిష్టించిన నంది విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. అలాగే గర్భాలయానికి ఎదురుగా పూర్వీకులు ఒక కొలను ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి భక్తులు సంప్రదాయబద్ధంగా ఈ కోనేటిలో స్నానమాచరించి దర్శనానికి వెళ్తారు. భక్తాదులు అధిక సంఖ్యలో శ్రీ కృష్ణ నందీశ్వర స్వామి దర్శనార్థం కోసం వస్తుంటారు. అదేవిధంగా శివరాత్రి సమయం,కార్తీక మాసం, ముక్కోటి ఏకాదశి లాంటి ప్రత్యేక పర్వదినాల్లో వేలాది సంఖ్యలో భక్తాదులు స్వామివారిని దర్శిస్తారు. అయితే అంత ప్రసిద్ధిగాంచిన శ్రీ విష్ణు నందీశ్వర క్షేత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది. మరి ముఖ్యంగా గర్భాలయానికి ఎదురుగానే ఉన్న కోనేరు అపరిశుభ్రంగా తయారయింది. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చిన ఆ ల య ం అభివృద్ధికి అటవీ చట్టాలు అడ్డంకిగా మారాయి. ఆలయ చుట్టుపక్కల అధ్వాన్నంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భక్తుల విజ్ఞప్తి మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా క్షేత్రానికి చేరుకొని స్వామీ,అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో అపరిశుభ్రంగా మారిన కోనేరు పరిశీలించి ఆమె కోనేరు ఆధునికరించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి కోనేరు సుందరీకరణ కోసం ప్రణాళికలు పంపారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ రూ ఐదు లక్షల ప్రత్యేక నిధులు కేటాయించినట్లు సమాచారం. అయితే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందానా జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికి క్షేత్రంలో కోనేరు పునరుద్ధరణ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ఇప్పటికే కోనేరులో నీటిలో పెరిగే మొక్కలతో నాచు ఏర్పడి చెత్తాచెదారంతో కూరుకుపోయి దుర్గంధం వెదజల్లే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా వారం రోజుల్లో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ ఆ దిశగా ఏర్పాట్లు ప్రారంభించినట్లు క్షేత్ర పరిధిలో ఏమాత్రం కనిపించడం లేదు. ప్రతి ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది కృష్ణానది క్షేత్రానికి వచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక్కడ ప్రతి ఏటా భక్తులు జాగారం చేసేందుకు పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు చేస్తారు. ఇవి కాక వారి కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, రైతుల కోసం బండలాగుడు పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయంలో అపరిస్కృతంగా కోనేరు, ఆలయ పరిసరాల ప్రాంతం శుభ్రం చేయకపోవడం వంటి కారణాలతో భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు కృష్ణ నందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి కోనేరు సుబ్రపరచాల్సిందిగా భక్తులు వేడుకుంటున్నారు.

### అధ్వాన్నంగా కృష్ణ నంది రహదారి

ఇదిలా ఉండగా శివ నంది క్షేత్రం నుంచి కృష్ణంది వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని అస్తవ్యస్తంగా తయారయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులు ఈ రహదారిలో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని శివ నంది నుంచి కృష్ణ నందికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేసి భక్తులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాయలసీమ ప్రజల సాగు త్రాగునీటి సమస్యలు తీర్చటమే లక్ష్యంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట




**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 5, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

గురువారం,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ,నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త ధారా సుధీర్ మరియు సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడు గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేయడం అలవాటుగా మారిందని వైయస్సార్సీపి పార్టీ పెద్దలు తీవ్రంగా విమర్శించారు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే సీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కూడా తాగునీరు, సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి , పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మాజీ మంత్రివర్యులు బుగ్గల రాజేంద్రనాథ్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, మరియు నంద్యాల, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య నెల్లూరు, ప్రకాశం, ఒంగోలు జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు





## వెల వెల బోతున్న సచివాలయాలు

### 12 గంటలు దాటిన ఖాళీ కుర్చీల దర్శనం

**విధులను గాలికి వదిలేస్తున్న సిబ్బంది**

**నంద్యాల ఫిబ్రవరి 5 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేయకుండా సేవలు అందించేందుకు సచివాలయాల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ సచివాలయ సిబ్బంది తమ విధులను గాలికి వదిలేసి సొంత పనులలో బిజీగా ఉండటంతో కొన్ని సచివాలయాలు మధ్యాహ్నం 12 దాటిన తర్వాత కూడా సిబ్బంది లేక లేకపోవడంతో కార్యాలయంలు వెలవెల బోతున్నాయి. పనుల కోసం వచ్చిన ప్రజలకు సచివాలయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండడంతో ఉసురుమని వెనుతిరుగుతున్నారు.



పాండురంగాపురం సచివాలయంలో ఖాళీగా ఉన్న కార్యాలయం




కానాల గ్రామం సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

ప్రజా రిపబ్లిక్



# ఎవరబ్బ జాగీరు కృష్ణా జలాలు..

# అవి రాయలసీమ హక్కు

**శ్రీశైలం డ్యాంకు భూములు కోల్పోయింది రాయలసీమ**

**పోతిరెడ్డిపాడు నుంచి పోరాటం మొదలు పెడదాం**

**కేసులు పెట్టించుకోవాలి .. జైళ్లకు పోవాలి**

**పార్టీలకు అతీతంగా వైఎస్ జగన్ వెంట నడవాలి**

**ఎవడూ ... గోదావరిబనకచెర్ల లాంటి ప్రాజెక్టును ప్రతిపాదించడు**

**ఆ మహానేత పుణ్యంతోనే జిల్లాలో నీళ్లు**

**అభివృద్ధి ముసుగులో .. అమరావతిలో దోపిడి**

**చంద్రబాబు 7 లక్షల కోట్లు దోపిడీకి పన్నాగం**

**మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**





**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** ఎవరబ్బ జాగీరు కృష్ణా జలాలు. అవి రాయలసీమ హక్కుఅని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా శ్రీశైలం డ్యాంకు భూములు ఇచ్చి రాయలసీమ ప్రాంతం సర్వం కోల్పోయిందన్నారు. కృష్ణా జలాలపై రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించింది దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రమేనని సూచించారు. సాగు,తాగునీటి హక్కుల కోసం పోతిరెడ్డిపాడు నుంచే పోరాటం మొదలు పెడదామని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పోతిరెడ్డిపాడులో జరిగిన బహిరంగ సభలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు.

**నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేయలేదు**

గాలేరునగరి, హంద్రీనీవా, ఎస్ఆర్‌బీసీ, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేయాలని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలు గన్నారన్నారు. ఆ మహానేత వైయస్ చలువతోనే ప్రాజెక్టులు వచ్చాయని అనంతపురం జిల్లాలో నీళ్లు చూస్తున్నామన్నారు. ఆయన వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ప్రాజెక్టులు ఊపందుకున్నాయని, అంతమాత్రాన నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేయలేదన్నారు. అన్నదమ్ముల్లా బేషజాలు లేకుండా కలిసి బతుకుదాం అని ఆ ప్రాంతానికి నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేశాడని గుర్తు చేశారు.

**సీమపై కక్షగట్టి ప్రాజెక్టుల పనులు ఆపాడు**

ఆయన చనిపోయిన తర్వాత ఏరోజూ ప్రాజెక్టుల గురించి, రైతుల గురించి ఆలోచించని చంద్రబాబు రాయలసీమపై కక్షగట్టి ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల పనులు జరగకుండా ఆపుతూ వచ్చాడు. చంద్రబాబుతో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య ఉండాలి కాబట్టి బయటకు చెప్పలేదంటున్నాడు. ఇద్దరూ దొంగతనంగా గూడుపుఠాని చేసుకున్నారు.

**తుంగభద్ర జలాలను ఆపే పరిస్థితి**

కర్నాటక, తెలంగాణ 88 టీఎంసీల పోలవరం కుడికాలవ నుంచి కృష్ణా బేసిన్‌లోకి వస్తున్నాయో అందులో 44 శాతం మాకు హక్కులున్నాయంటూ డీపీఆర్ చేసుకుని అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారు. తెలంగాణలో అప్పటిదాకా ఎలాంటి అప్రూవ్ లేని పాలమూరు రంగారెడ్డి, దిండి ప్రాజెక్టులకు హక్కు కల్పించాలంటూ సీడబ్ల్యూసీకి వారు నివేదిక ఇచ్చారు. ఇప్పుడు గోదావరిబనచెర్ల ప్రాజెక్టుకు 200 టీఎంసీలు తరలిస్తామంటే...గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు మళ్లీ 88 టీఎంసీలు మాకు హక్కు కల్పించాలంటూ కర్నాటక నుంచి వచ్చే తుంగభద్ర జలాలను ఆపే పరిస్థితి ఉంటుందన్నారు.

**పోతిరెడ్డిపాడు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు**

గోదావరి బేసిన్ వాటర్‌ను కృష్ణా బేసిన్‌కు తరలిస్తే ఎగువ రాష్ట్రాలకు హక్కులొస్తాయి. కాబట్టి ముందుగా కృష్ణా, తుంగభద్ర నదులపై మనం నిర్మించాల్సిన ప్రాజెక్టులు, తవ్వాల్సిన కాలువలు, ఇవ్వాల్సిన ఆయకట్టు సంపూర్ణంగా నిర్మాణం పూర్తయ్యేదాకా కడుపుకు అన్నం తినేవాడెవడూ ఇలాంటి గోదావరిబనకచెర్ల లాంటి ప్రాజెక్టును ప్రతిపాదించడన్నారు. జగన్ హయాంలోనే డీపీఆర్ అయింది. కానీ శ్రీశైలం డ్యాం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు, గాలేరునగరి నుంచి హంద్రీనీవా చివరి జలాలైనచిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీరు ఇచ్చే ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయిన తర్వాతనే గోదావరిబనకచెర్ల చేపట్టాలని, వెలిగొండను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లా చేయాలనేది ఆయన ఆలోచనన్నారు. ఎగువనున్న రాయలసీమ ప్రాంతానికే ప్రాజెక్టుల అవసరం. రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి. అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. రాయలసీమ ప్రాంతానికి ఎగువ నుంచి నీళ్లు తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అందుకే అంతకు ఎగువ ప్రాంతం నుంచి నీళ్లు తీసుకొచ్చేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు వైఎస్ జగన్‌మొహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. పాలమూరు, దిండి ప్రాజెక్టుల నుంచి రోజూ రెండు టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మనం రోజూ మూడు టీఎంసీల నీళ్లు తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నారు.

**తప్పు చేశాం...ఇరోజు ఇబ్బందులు పడుతున్నాం.**

రాయలసీమ జిల్లాలతో పాటు ఒంగోలు, నెల్లూరు జిల్లాల ప్రాంతాల్లో శ్రీశైలం ఆధారిత ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి ఉన్నది వైఎస్ కుటుంబానికే. రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన ప్రాజెక్టులన్నీ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తారు. మరోమారు వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుందాం.

**ల్యాండ్ పూలింగ్‌తో 7 లక్షల కోట్లు దోపిడీ**

పోరాటాలు చేయాలి. పాదయాత్రలు చేయాలి. కేసులు పెట్టించుకోవాలి. లాఠీ దెబ్బలు తినాలి. జైళ్లకు పోవాలి ఇలా ఏమీ జరగంది ప్రాజెక్టులు రావు..నీళ్లు రావు. ముఖ్యంగా యువత ముందుకు రావాలి. యువత నిర్వీర్యం కాకూడదు. సోషల్ మీడియా ఉచ్చులో పడిపోకూడదు. నీటి కోసం పోరాడాలి. నీళ్లుంటేనే నాగరికత ఉంటాది. నాగరికత ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. పార్టీలకు అతీతంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడవాలి. ఆయనను గెలిపించుకోవాలి. చంద్రబాబు ఏరోజూ కూడా రైతుల గురించి కాని, ప్రాజెక్టుల గురించి కాని ఆలోచించలేదు. రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టుల పనులు జరగకుండా ఆపుతూ వచ్చాడు. అభివృద్ధి ముసుగులో అమరావతిలో చంద్రబాబు దోపిడీ చేస్తున్నారు. ల్యాండ్ పూలింగ్‌తో 7 లక్షల కోట్లు దోపిడీ పన్నాగం రచించారు. జగనన్న చెప్పినట్లు ప్రభుత్వ భూముల్లో రాజధాని నిర్మించి ఉంటే 7 లక్షల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చేదన్నారు.





# పోలీసు శాఖకు వాహనాలను అందజేసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి,మాజీమంత్రి పల్లె

**సకాలంలో ఘటన స్థలాలకు వెళ్లేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగం**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎస్పీ హామీ**

**ఎమ్మెల్యే సింధూర , మాజీ మంత్రి పల్లెకి కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్పీ**

**పోలీసుల సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**శ్రీ సత్యసాయి క్రైమ్, ఫిబ్రవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ శాఖకు సిఎస్ఆర్ ఫండింగ్ కింద రూ,75. లక్షలతో 5, వాహనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అందజేశారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో వాహనాలకు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్, ఎమ్మెల్యే ,మాజీమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని ప్రారంభించారు . అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో పోలీసు స్టేషన్లకు సంబంధించి వాహనాలు పాతవి అయినందున ఏవైనా ఘటనలు జరిగినప్పుడు అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఆలస్యం జరిగేదన్నారు. అత్యవసర సమయంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండేదన్నారు. ఈ సమస్యను గుర్తించి పుట్టపర్తి నియోజకవర్గంలో పోలీసు శాఖకు వాహనాలు కావాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించి 5 వాహనాలను పోలీసు శాఖకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పోలీస్ అధికారులు కూడా ఒక మోటివేషన్ లా భావించి అందుబాటులోకి వచ్చిన వాహనాలను సద్వినియోగం చేసుకుని సమయం వృధా కాకుండా సకాలంలో ప్రజల సమస్యల పట్ల స్పందించాలని సూచించారు.

**జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో జిల్లా ఎస్పీ కృషి**

పోలీసుల సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ అవిశ్రాంత సేవలు అందించడంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న సేవలో పాలుపంచుకునేలా ఈ వాహనాలను అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చినా, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అంకితభావంతో పనిచేసి దేశవ్యాప్తంగా జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో జిల్లా ఎస్పీ, పోలీసుల కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు రావడం, స్వయంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి , సత్యసాయి జయంతి ఉత్సవాలు విజయవంతం చేశారని ప్రశంసించడంలో పోలీసుల సేవలు వెలకట్టలేనివన్నారు. వీఐపీలు, వీవీఐపీలు విచ్చేసినా సత్య సాయి శతజయంతి ఉత్సవాలు విజయవంతం చేయడంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి నేతృత్వంలో పోలీసులు పనిచేసిన తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు. నూతన వాహనాల అందజేయడం వల్ల సకాలంలో పోలీసుల సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా అందుతాయన్నారు. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించే పోలీసు, వైద్య శాఖలకు సమాచారం ఇవ్వగలిగితే గోల్డెన్ అవర్ లో వారు స్పందించి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు

**పోలీసు వ్యవస్థ అనేది ఎంతో కీలకమైనది**

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో పోలీసు వ్యవస్థ అనేది ఎంతో కీలకమైనదని నిత్యం ఎక్కడ ఏ ప్రమాదం కానీ ఫ్యాక్షన్ గొడవలు కానీ ఉత్సవాలు కానీ జరిగినా మొదట ఉండేది పోలీసులే అన్నారు. జిల్లా ఎస్పీ ఏ ప్రాంతాలలో విధులు నిర్వహించిన అక్కడ ప్రజల ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్ష కలిగిన వారిని అదేవిధంగా సత్యసాయి జిల్లాను కూడా ప్రశాంతమైన వాతావరణంలో నడిపిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ వారికి వాహనాలు సమకూర్చిన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్ , బిల్డర్ కిట్టు, సాయి కుమార్, ప్రదీప్, భువనేశ్వర్ రెడ్డిలను జిల్లా ఎస్పీ ,ఎమ్మెల్యే, మాజీ మంత్రి లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్ బి సి ఐ వెంకటేశ్వర్లు,, సి ఐ లు శ్రీనివాసులు ,సురేష్, మారుతి శంకర్, నరేందర్ రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి,ఆర్ ఐ లు వలి, మహేష్, రవికుమార్, ఎస్సైలు కూటమి నాయకులు పాల్గొన్నారు.